www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 1 జూన్ 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

అన్నదాన భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అయినవిల్లి



భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

అయినవిల్లిలో విఘ్నేశ్వర స్వామి ఆలయ అన్నదాన భవనాన నిర్మాణానికి ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా బుధవారం భూమి పూజ చేశారు. అన్నపూర్ణ నిలయంగా ఈ భవనానికి పేరు పెట్టారు. రూ.6 కోట్ల 40 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కార్యక్రమానికి రాజ మహేంద్రవరం దేవాదాయ శాఖ కమిషనర్ యం.విజయ రాజు, ఆలయ ఛైర్మన్ నంబూరు వెంకటరమణ రాజు, ప్రధాన అర్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి, మాచరి వినాయకరావు, స్థానిక జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ మురుగు అక్కడే..

▶ అధ్వానంగా డ్రెయిన్లు ▶ పట్టణంలో పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో రూ.లక్షలు వెచ్చించి డ్రెయినేజీల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి విరుద్ధంగా ఉంది. మురుగు రహదారులపైనే దర్శనమిస్తోంది. ఏదోఒక ప్రాంతంలో కాదు. ఈదరపల్లి రోడ్డు, కలశంసెంటర్, సినిమారోడ్డు, ముమ్మిడివరంగేట్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, నల్లవంతెన, కాలేజీరోడ్డు తదితర చోట్ల ఇదే పరిస్థితి. వర్షా కాలంలో అయితే మురుగు కాలువలు నిండి పొంగిపొర్లుతాయి. అయితే ప్రస్తుతం కాలువల్లో ఎక్కడ పూడిక అక్కడే ఉంటోందని వ్యాపారులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం జిల్లా అధికారులు, మంత్రి, ఎంపీ, ఎంఎల్‌సిలు ప్రయాణించే ప్రధాన రహదారులు సైతం మురుగుతో నిండి కనిపిస్తున్నాయి. ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు కనీసం అటువైపు చూడటం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. మురుగుకాలువలపై ఆక్రమణల కారణంగా కొన్నిచోట్ల పూడిక తొలగించట్లేదు. రూ.30 లక్షలు వెచ్చించి మురుగు కాలువల్లో పూడిక తీత పనులు చెబుతున్నా కాలువల్లో ఎక్కడ పూడిక అక్కడే ఉంటోందని వ్యాపారులు, స్థానికులు ఆరోపిస్తున్నారు పట్టణంలో 172కి.మీ. పొడవున ఉన్న మురుగు పారుదల వ్యవస్థలో సుమారు 50 కిమీ. పరిధిలో ఆక్రమణ ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు కిందకు, మురుగుకాలువ పైకి ఉండటం కూడా కారణమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు కాలువలసమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. నిత్యం ముమ్మిడివరం గేట్ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగులో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



అమలాపురం పట్టణం గొల్లగూడెంలో ప్రధాన రహదారిపై చెత్త



ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయిన డ్రెయిన్

దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు కనీసం అటువైపు చూడటంలేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు.

చర్యలు చేపడతాం

మురుగుకాలువలపై ఆక్రమణల కారణంగా కొన్నిచోట్లపూడిక తొలగించట్లేదు. గత సంవత్సరం పట్టణంలో ఆక్రమణలు తొలగించి, పూడిక తీయిస్తాం. పట్టణంలో మురుగు కాలువ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలు తొలగించి, పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాం. కొన్ని మురుగు కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అధికారుల పర్యవేక్షణలో మురుగుకాలువలలో పూర్తిగా పూడికలు తొలగిస్తాం. -కె.అప్పలరాజు, మున్సిపల్ డిఇ

నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంతో పాటు మండలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ తెలిపారు. పట్టణంలో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్‌ను రాష్ట్రమంత్రి వేణు, రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. మరికొన్ని భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహకారంతో రామచంద్రపురం పట్టణాన్ని గార్బేజ్ రహిత పట్టణంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే తరహాలో స్వచ్ఛ, స్వేచ్ఛ, స్నేహ రామచంద్రపురం దిశగా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పట్టణాన్ని తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన సమాజంలో దాతల సహకారంతో అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రూ.కోటితో నిర్మించిన మండల తహశీల్దార్ భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా రూ.కోటి 20 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. కూరగాయలు పండించే రైతులు తమ కూరగాయలను విక్రయించుకునే విధంగా విధంగా రూ.కోటితో రైతుబజారు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం పరిధిలో నిరుపయోగంగా ఉన్న స్థలంలో 28 షాపులు నిర్మించడం ద్వారా పురపాలక సంఘం ఆర్థిక పరిపుష్టి చేకూర్చే విధంగా శంకుస్థాపన పనులు చేపట్టామన్నారు. వెల్లలో తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా పాత జనరేటర్ల స్థానే కొత్త జనరేటర్లు ఏర్పాటు చేసి గ్రామంలో నీటి యద్దడి లేకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు, రామచంద్రపురం అర్బన్ తహశీల్దార్ తేజేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, రైతు బజార్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరుల పాల్గొన్నారు.



తహశీల్దార్ భవన ప్రారంభంలో ప్రముఖులు

డాక్టర్ 'కొండమూరి' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామీణ వైద్య పితామహుడు, వైద్య విద్యలో ఏకలవ్యుడు, వేలాది గ్రామీణ ప్రజల ప్రాణదాత డాక్టర్ కొండమూరి నరసింహమూర్తి సేవలు ప్రశంసనీయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, సర్జన్ ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ పిండి నరసింహ మూర్తి పేర్కొన్నారు. బుధవారం కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఆయన శిష్యబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొండమూరి నరసింహమూర్తి విగ్రహ ఆవిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ వైద్య వత్తిలో ఆయన మకుటం లేని వ్యక్తిగా పేదలకు వైద్య సేవలు అందించి ప్రజల్లో మంచి గుర్తింపును పొందారన్నారు. ఆయన శిష్య బృందం సుమారు 30 మంది వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్ కొండ మూరి కుమారుడు సత్యనారాయణ, అల్లుడు మడకా రాంబాబు తో పాటు వారి కుటుంబ సభ్యులంతా వైద్య వృత్తిలో కొనసాగుతూ వైద్య సేవలు అందించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొండమూరి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

పొగాకు అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భం గా నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రామ్‌లో భాగంగా జిల్లా ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ ఐ.జాన్ లేవి, ఎన్‌సిడి సోషల్ వర్కర్ ప్రమీల ఆధ్వర్యంలో 'మాకు ఆహారం కావాలి పొగాకు కాదు" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక అమలాపురం ఏరియా ఆసుపత్రి నుంచి నల్ల వంతెన వరకు, తిరిగి మరల నల్ల వంతెన నుంచి అమలాపురం ఏరియా ఆసుపత్రి కి ఈ ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ తదనంతరం పొగాకు వలన కలిగే తీవ్రమైన ఆరోగ్య పరిమాణాలపై డాక్టర్ సౌమ్య (సైకియాట్రిస్ట్) అవగాహన కల్పించారు. అదే విధంగా పొగాకు కాల్చేవారితో పాటు పీల్చే వారికీ కూడా ప్రమాదమన్నారు. పొగాకును ఏ రూపంలో తీసుకున్న నష్టమేనని పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ గొంతు కాన్సర్, గుండె పోటు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం నాన్-కమ్యూనికబుల్ డిసీజస్ ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ ఐ.జాన్ లేవి, సోషల్ వర్కర్ ప్రమీల, పోలీస్ విభాగం నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రభాకరరావు, పోలీసులతో అమలాపురం ఎపి ఆర్‌టిసి పరిసర ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది ఆశ వర్కర్స్, ఎఎన్‌యమ్, ఎమ్ఎల్ హెచ్‌పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పానల్ ఛైర్‌పర్సన్ పిల్లి గణేశ్వ రరావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించారు. 21వ వార్డులో వీధిలైట్లు వెలగక పోవడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టిడిపి కౌన్సిల్ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఏడాది క్రితమే ఉన్నతాధి కారులకు సమస్యను వివరిం చామన్నారు. అనంతరం ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 21,27,28 వార్డుల్లో జరిగిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులతో ఇప్పటికే మాట్లాడా మన్నారు. త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అజెండాలో పేర్కొన్న 25 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలుపగా రెండు అంశాలను రికార్డు చేశారు. తొలుత మాజీ కౌన్సిలర్ కడియాల సత్యనారాయణ మతికి కౌన్సిల్ సంతాపం తెలిపింది. సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వేసవి శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వేసవి శిబిరాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మూఢనమ్మకాలను విశ్వసించరాదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు అన్నారు. ముమ్మిడివరం మండలం స్థానిక కుమ్మర్ల వీధి చివర రవీంద్ర స్కూల్లో బాలల వేసవి వినోద కేంద్రంలో ఏడో రోజు ఇంద్రజాలకుడు చింతా శ్యామ్ కుమార్ ఇంద్రజాల ప్రదర్శన బాలబాలికలను ఆకట్టుకుంది. మొదట జన విజ్ఞాన వేదిక జిల్లా అకడమిక్ కన్వీనర్ ఎన్.అబ్బులు కార్యక్రమాన్ని ప్రారంభించగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు అధ్యక్షత వహించారు. జెవివి ముమ్మిడివరం అధ్యక్షుడు కె.రాము సరదా గణితం అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా రిసోర్స్ ప్రొఫెసర్ బి.రాంప్రసాద్ వేసవి వినోద శిబిరం గురించి వివరిం చారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ పి.ఎల్.శ్రీనివాసన్ వేదికను సమకూర్చారు. పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వర్లు సౌండ్ సిస్టమ్ ను అందించారు. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ నాయకుడు ఆర్‌బివి.రమణ, హిమబిందు, బి.బాబూ రావు హాజరయ్యారు.



ముమ్మిడివరం వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు



ఐ.పోలవరం మండలంలోని నందులవారిమెరకలో వేసవి విజ్ఞాన శిబిరం

6వ రోజుకు వేసవి వినోద కేంద్రం

ఐ.పోలవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నందులవారి మెరక ఎంపిపి పాఠశాల్లో సిఐటియు మండల కార్యదర్శి కె.నాగలక్ష్మి ప్రోత్సహంతో విద్యార్థులకు వేసవి వినోద కేంద్రాన్ని 6వ రోజుకు చేరింది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కెవివి సత్యనారాయణ హాజరై గురజాడ దేశభక్తి గేయం ప్రాముఖ్యత తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఇంద్రజాలకుడు చింతా శ్యామ్ కుమార్ ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు, యుటిఎఫ్ జిల్లా నాయకుడు వై.బాలాజీ, పిటిఎం ట్రస్టు వ్యవస్థాపకులు పుల్లెపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కృషి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఎంఎల్ఎ ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు బుధవారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామంలో రూ.40 లక్షల తో రూపు దిద్దుకున్న గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్అండ్ బి రోడ్డు నుంచి నార్కెడిమిల్లి వరకు రూ.1 కోటి 80 లక్షలతో చేపట్టబోయే సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎ అనంతరం గ్రామ వాలంటీర్లను సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, ఎంపిపి కుండ అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, సర్పంచ్ పాల నాగేశ్వరరావు, మండల వైసిసి కన్వీనర్ కనుమూరు శ్రీనివాసరాజు, ఆర్అండ్‌బి ఎఇ కడియాల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

2న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణంలోని ఏడిద బైపాస్ రోడ్డు, సంఘం కాలనీ, విజయలక్ష్మి నగర్, మెహర్ ఆశ్రమం, సత్యశ్రీ రోడ్డుల్లో 2వ తేదీ శుక్రవారం విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్నామని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్ వర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



విచారణ జరుపుతున్న అధికారులు

సాంఘిక బహిష్కరణపై అధికారుల విచారణ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెంలో ఒకే సామాజిక వర్గంలో సాంఘిక బహిష్కరణ పై ఆ గ్రామంలో అధికారులు బహిరంగ విచారణ చేపట్టారు. గ్రామంలో ఇటీవల ఒకే సామాజిక వర్గంలో ఏర్పడిన విభేదాల కారణంగా సంఘ పెద్దలు తమ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ కు గురిచేశారంటూ గ్రామానికి చెందిన పరమట రాజశేఖర్, పరమట రాజేశ్వరి,గిడ్ల పార్వతి మరో కుటుంబం ఈనెల 29న జిల్లా కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ సమక్షంలో బుధవారం తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ ఎంవి.రమణ లు బుధవారం ఆ గ్రామంలో రెండు పక్షాలతో సమావేశం నిర్వహించి, బహిరంగ విచారణ చేశారు. రెండు పక్షాల వాదనలు విని వారికి నచ్చజెప్పి వారి మధ్య సయోధ్య కుదుర్చారు. రెండు పక్షాలు తామంతా కలిసి ఉంటామని అధికారుల సమక్షంలో లిఖితపూర్వకంగా సంతకాలు చేశారు. సయోధ్య అనంతరం గ్రామంలో పరిస్థితులపై వచ్చే నెల 7న మరో మారు సమావేశం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. బహిరంగ విచారణపై నివేదిక ను కలెక్టర్ కు అందజేస్తామని తహశీల్దార్ వెంకటేశ్వరి తెలిపారు



నూతన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌తో ప్రముఖులు

కబడ్డీ క్రీడాకారులకు ఉచిత బీమా

ప్రజాశక్తి-రావులపాలెం

క్రీడాకారు ల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని వారికి రక్షణగా ఉండేందుకు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ తరపున ఎపిలో అన్ని జిల్లాల్లో గల మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులకు ఉచితంగా ఇన్సూ రెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి(విక్టరీవెంకటరెడ్డి) ప్రకటించారు. రావులపాలెంలోని సిఆర్‌సి లో బుధవారం ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీగా యలమంచిలి శ్రీకాంత్ లతో కూడిన 11 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ కమిటీని ప్రకటించారు. కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ కబడ్డీ క్రీడాకారుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో ఎంతమంది కబడ్డీ క్రీడాకారులైతే ఉన్నారో వారందరికీ ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ తరపు నుంచి ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నెల రోజుల్లోపు కబడ్డీ క్రీడాకారుల జాబితా, వారి ఆధార్ కార్డులను అసోసియేషన్ కు అందజేయాలని జిల్లాల కార్యవర్గాలకు పిలుపునిచ్చారు. తొలి టోర్నమెంట వాడపల్లి వెంకటేశ్వర స్వామి ప్రాంగ ణంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిఆర్‌సి స్పోర్ట్స్ డైరెక్టర్ నల్ల మిల్లి రాఘవరెడ్డి, సిఆర్‌సి కార్యవర్గ సభ్యులు పాల్గొ న్నారు. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధక్షునిగా రావులపాలెంకు చెందిన డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి(విక్టరీ వెంకటరెడ్డి), జనరల్ సెక్రెటరీగా యలమంచిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కెవి.ప్రభావతి, జెఎస్‌వి ప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్‌గా ఎం.సుబ్బరాజు, జాయింట్ సెక్రెటరీలుగా వి.కృష్ణ, ఎస్.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా యలమరెడ్డి శ్రీకాంత్, ఒ.రవీంద్ర రెడ్డి, టి.మమత, ఎం.సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



జీలకర్ర బెల్లంతో స్వామివారి కళ్యాణం ఘట్టం

కమనీయంగా బాలబాలాజీ కల్యాణోత్సవం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ తిరు కళ్యాణ మహోత్స వంలో భాగంగా రెండవ రోజు బుధవారం సహస్ర నామార్చనలు, ధ్వజారోహణలు, గరుడ వాహనంపై స్వామివారి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవంలో హరి శ్రీనివాస్ కోలాట భజన, ద్వారక గురు వుల ఆధ్వర్యంలో భీమవరం కోలాట భజన ఆకట్టుకున్నాయి. వాణి మహిళా సత్సంగ మిత్ర బీందం, అప్పనపల్లి వారిచే లలిత, విష్ణు సహస్ర పారాయణ, అరుణకుమారి మానేపల్లి వారిచే భజన, సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. మద్దాలి తిరుమ సింగరాచార్యులు ఉప ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాస్‌ల స్వామివారి ఎదుర్కోలు సన్నాహం ఆకట్టు కుంది. కలమచర్ల మురళీకృష్ణ ముఖ్య అర్చక బృందం 146 మంది కళ్యాణ కర్తలచే స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. దేవ దాయ ధర్మాదాయ శాఖ తరపున ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వాడపల్లి, అమలాపురం వెంకన్న ఆలయ ఇఒలు పట్టు వస్త్రా లు సమర్పించారు. కార్యక్రమంలో ధర్మకర్తల్లి మండల చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,సభ్యులు, ఇఒ శ్రీరామవరప్రసాదరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన స్ఫూర్తి ప్రదాతకు గజమాల

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు నిత్యాన్నదాన స్ఫూర్తి ప్రదాత మొల్లేటి రామస్వామి, ఆదిలక్ష్మి దంపతుల విగ్రహాలకు బుధవారం శెట్టిబలిజ సంఘాలు గజమాలతో అలంకరించాయి. రామస్వామి మనవరాలు ఆదిలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం సహకారంతో మామిడికుదురు మండల ఆధ్వర్యంలో స్థానిక బాల బాలాజీ శెట్టి బలిజ సంఘాలు తాటిపాక నుంచి అప్పనపల్లి వరకు గజమాలతో ముందుగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్ర మంలో సంఘ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీని వాస్, బొక్క పెద్దిరాజు మొల్లెట్ శ్రీనివాస్, వాసంశెట్టి శంకర్రావు, మామిడి శెట్టి మనోహర్, జోగి వెంకట రామకృష్ణ, పిచ్చెట్టి సత్య చంద్రావు, కడలి నూక రాజు ర్యాలీగా ఆలయానికి వెళ్లారు.



పూలమాల వేస్తున్న సంఘం నాయకులు



బాలబాలాజీ స్వామి వారి ప్రజాశక్తి ప్రత్యేకసంచిక ఆవిష్కరిస్తున్న ఛైర్మన్, సభ్యులు

బాల బాలాజీ కల్యాణ మహోత్సవ ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ తిరు కళ్యాణ మహోత్సవ ప్రత్యేక అనుబంధం ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం అభినందనీయమని ధర్మకర్తల మండలి ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ అన్నారు. ఆలయ ఆవరణలో బుధవారం కళ్యాణ మహోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రత్యేక కథనాలతో సంచిక ప్రజలలోకి తీసుకువెళ్లిన 'ప్రజాశక్తి' సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టూరి సత్యనారాయణ (సత్తిబాబు), బొరుసు పార్వతీ దుర్గా భవాని పల్లంరాజు(పండు), కొమ్ములు సూర్య నారాయణమూర్తి (సూరిబాబు), గూటం శ్రీనివాసరావు, ఉప ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, మొల్లేటి రమేష్, సత్యమూర్తి, గుత్తుల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



సజ్జలకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

కోటిపల్లి రైల్వేలైన్‌కు నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

తాడేపల్లి లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకీష్ణారెడ్డి ని బుధవారం కోనసీమ జెఎసి కార్యవర్గం కలిసింది. ఈ సందర్భంగా కోటిపల్లి రైల్వే లైన్ కు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇచ్చేలా కృషి చేయాలని విన్నవించారు. దీనిపై సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నిధుల విడుదలకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. సజ్జలను కలసిన వారిలో కోనసీమ జెఎసి ఛైర్మన్ విఎస్.దివాకర్, కన్వీనర్ బండారు రామ్మోహన్‌రావు, కో కన్వీనర్లు మంత్రి ప్రగడ వేణుగోపాల్, డాక్టర్ మంగళంపల్లి అరుణ్ కుమార్, డాక్టర్ మధుర నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

ఏసిబికి చిక్కిన మున్సిపల్ ఎఇ

ప్రజాశక్తి - పిఠాపురం

సివిల్ కాంట్రాక్టర్ వద్ద నుండి రూ.40 వేలు లంచం తీసుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో ని ఇంజినీరింగ్ సెక్షన్ ఎఇగా విధులు నిర్వహిస్తున్న వంశీ అభిషేక్ ఏసిబీ వలకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. ఏసిబి అడిషనల్ ఎస్‌పి సౌజన్య తెలిపిన వివరాల ప్రకారం రాజమహేంద్రవరం ఏసిబి అధికారులకు ఈ నెల 26వ తేదీన పట్టణానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ ఎస్.సత్యనారాయణ తాను పూర్తిచేసిన రెండు సివిల్ పనులకు సంబంధించిన ఎం బుక్స్ తయారు చేయడానికి దాన్ని ఆన్‌లైన్ నమోదు చేయించేందుకు ఎఇను సంప్రదించగా రూ.40వేలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు ట్రాప్ పోసీడింగ్స్‌తో కాంట్రాక్టర్ నుండి రూ.40వేలు బుధవారం తన కార్యాలయంలోనే వంశీ అభిషేక్ లంచం తీసుకుంటుండగా ఏసిబి దాడులు నిర్వహించి పట్టుకున్నామని, అతని కుడి చేతిపై నిర్వహించిన రసాయన పరీక్ష సానుకూల ఫలితాన్ని ఇచ్చిందని ఆమె తెలిపారు. సదరు ఎఇ చర్ల సెంటర్లో నివాసం ఉంటున్న ఇంట్లో కూడా అధికారులు సోదాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి దాడులు నిర్వహించడంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. మున్సిపల్ ఇంజినీరింగ్ సెక్షన్ కార్యాలయం లోపలికి ఎవరూ రాకుండా ఆధీనంలోకి తీసుకున్నారు. ఎఇ అభిషేక్ లంచంగా తీసుకున్న రూ.40వేలను స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్‌లో సమాచారం పలు పత్రాలను పరిశీలించారు. ఏసిబి దాడుల్లో వారికి కొనసాగాయి. ఈ దాడులలో ఏసిబి సిఐలు వి.పుల్లారావు, వై.సతీష్, డి.వాసు కృష్ణ, బి.శ్రీనివాస్, ఎస్ఐ విల్సన్ సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను విలేకరులకు చూపిస్తున్న ఎఎస్‌పి ఖాదర్ బాషా

హిజ్రా హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

హిజ్రా హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం అమలాపురం ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఖాదర్ బాషా వివరాలను వెల్లడించారు. గత నెల 13న రాత్రి ఆలమూరు మండలం జొన్నాడ గ్రామ శివారు 216 జాతీయ రహదారిని ఆనుకొని పంటకాలువలో ధవళేశ్వరానికి చెందిన మరపట్ల ఆనంద్ (ఎ.ఆనంది) అను హిజ్రాని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు పోలీసులకు సమాచారం వచ్చిందన్నారు. చుట్టుప్రక్కల వారి ద్వారా విషయం తెలుసుకొన్న ఆనంది గురువు అయిన ధనాల మందాకిని ఆలమూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఆలమూరు ఎస్ఐ శివప్రసాద్ కేసు నమోదుచేశారన్నారు. కొత్తపేట డిఎస్‌పి రమణ పర్యవేక్షణలో రావులపాలెం సిఐ రజని కుమార్ దర్యాప్తు చేపట్టారన్నారు. దర్యాప్తులో భాగంగా ఆనంది తో పరిచయం ఉన్న కేతా భరత్ వెంకటసుధీర్, ఎ.పెద్దకెతాను, అతని స్నేహితులు అయిన వీలు కళ్యాణ్, ఎ.పెద్దకల్లి, సింగంపల్లి కార్తికేయ, ఎ.సింభ, ఎ.సోనూను విచారించామన్నారు. గత నెల 13న రాత్రి కేతా భరత్ వెంకట సుధీర్, స్నేహితులు సింగంపల్లి కార్తికేయ, సోనూ కలిసి ఆనంది(హిజ్రా)ని మోటార్ సైకిల్‌పై వేమగిరి సెంటర్‌లో ఎక్కించు కొన్నారన్నారు. తర్వాత మద్యం కొనుక్కొని జొన్నాడ శివారు పంటకాలువ వద్దకు తీసుకు వెళ్లారన్నారు. అనంతరం పెద్ద కేత మరొక స్నేహితుడు వీలు కళ్యాణ్ కు ఫోన్ చేసి అక్కడకు రప్పించుకొన్నారన్నారు. పెద్ద కల్లీ కూడా మద్యం తాగిన తర్వాత ఆనంది(హిజ్రా) పెద్ద కేతా గురించి తప్పుడు గా ప్రచారం చేస్తుందనే కోపంతో ముందుగా కేతా భరత్ బటన్ నైఫ్ తో ఆనందిని పొడి చాడన్నారు. సోనూ కాళ్ళు పట్టుకొగా, పెద్దకెతా వద్ద ఉన్న బటన్ నైఫ్‌ని కల్లీ లాక్కొని ఆనందిని కోసివేశా డన్నారు. సోనూ బీర్ బాటిల్ తో తల మీద కొట్టడంతో ఆనంది చనిపోయిందని ఎఎస్ పి తెలిపారు. ముగ్గురూ ఆనంది ని పక్కనే ఉన్న పంట బొదే లోకి నెట్టివేశారు. అప్పటికి ఆనంది (హిజ్రా) కొన ఊపిరి తో ఉండటంతో కల్లీ గమనించి ఆమె మెడను బటన్ కత్తితో కోసి వేశాడన్నారు. నిందితులు ముగ్గురూ ఇచ్చిన వాంగ్మూలం అరెస్టు చేసి వారి వద్ద నుంచిహత్య చేయడానికి ఉపయోగించిన బటన్ నైఫ్‌ని, రూ.800 నగదు, మోటార్ సైకిల్, ఒక సిడి డీలక్స్ మోటార్ సైకిల్‌ను స్వాధీనపరచుకున్నామన్నారు. ముగ్గురు నిందితుల్లో కేతాపై గతంలో హత్య కేసు ఉందన్నారు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరంమండలంలోని సుందరపల్లి వద్ద ఇసుక లారీ ఢీకొని మంగళవారం రాత్రి ఒక వ్యక్తి మృతి చెందాడు. కోటిపల్లి నుంచి ఇసుకలోడుతో వెళు తున్న లారీ సుందరపల్లి మద్ద సుబ్బారావు అనే వ్యక్తిని ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని రామచంద్ర ఏరియా ఆసుపత్రిలో తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కె.గంగవరం ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

బిసిలకు రక్షణ చట్టం ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-కొత్తపేట


బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తానని ఇటీవల రాజమహేంద్రవరంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రకటనపై టిడిపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బుధవారం మండలం టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో కొత్తపేటలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలోమండల టిడిపి బిసి సెల్ అధ్యక్షులు కముజు వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి కార్యదర్శి యల్లమిల్లి జగన్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ చవల జగన్నాథం, పార్లమెంటు గౌడ సాధికారిక సమితి కన్వీనర్ మిద్దె ఆదినారాయణ, మాజీ సర్పంచ్ రెడ్డి తాతాజీ, గుబ్బల సత్తిపండు, మాజీ సర్పంచ్ జక్కంశెట్టి చంటి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

270 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పెరంబదూర్ లైవార్ కామరాజర్ ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 270 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఒఎన్‌జిసి, ఈస్టర్న్ ఆఫ్ షోర్ కాకినాడ, ఇనార్బిట్ ఆసుపత్రి, లయన్స్ క్లబ్ యానాం పిల్లరాయ సభ్యులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు. లయన్స్ క్లబ్ యానాం పిల్లరాయ ప్రెసిడెంట్ పులపర్తి శ్రీను మాట్లాడుతూ 270 మందికి హెల్త్ చెకప్ నిర్వహించామని దానిలో 31 మందికి కంటి ఆపరేషన్ కొరకు రాజమహేంద్రవరం పరమహంస యోగా నంద నేత్రాలయ ఫౌండేషన్ పంపించామన్నారు. ఈనెల 2న దరియాలతిప్ప కెఆర్ నారాయణ్ ప్రభుత్వ హైస్కూల్, 4వ తేదీన కనకాలపేట కెబివిఎన్ ప్రభుత్వ హైస్కూల్లో ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను నిర్వహి స్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ అశోక్ కోరారు. శిబిరంలో ఆర్ఎంఒ మునిస్వామి, ఒఎన్‌జిసి డైరెక్టర్ మాలిక్, సిఐ షణ్ముగం, ఎస్ఐ శేరు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు, ఎంఎల్ఎ అశోక్

దొమ్మేటి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయ మని ప్రజాసంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వర్‌రావు, అత్తిలి బాబూరావు తణుకు రాంబాబు, గోడి భాస్కర రావు వద్ది ఏసుకొండలు, దుప్పి అద్దుర్ల దేవుడు అన్నారు. కాకినాడ దొమ్మేటి కుటుంబ సభ్యులను కలిసి స్వర్గీయులో దొమ్మేటికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడుతూ దొమ్మేటి నియోజకవర్గంలో ఎంఎల్ఎ కాక ముందు నుంచి అనేక సేవలు ప్రజలకు అందించారని, ఎంఎల్ఎ కాకముందే ప్రజలకు అనేక రూపాలలో సహకరించారన్నారు. నిరంతరం ప్రజలలో తిరుగుతూ ప్రజల అభిమానాన్ని పొందుతూ ప్రజల మనిషి అనిపించుకున్నారని అటువంటి మనిషి మన మధ్య లేక పోవడం చాలా విచారం కరమన్నారు. ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ప్రజలకు సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ పేలి ధాన్యం రాశుల దగ్ధం

ప్రజాశక్తి - కాజులూరు

పంట పొలాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో ధాన్యం రాసులు దగ్ధం అయినట్టు స్థానికులు, రెవెన్యూ సిబ్బంది తెలిపారు. బుధవారం మండలంలోని సెలపాక గ్రామంలో వల్లూరి రామకృష్ణ చౌదరి పొలంలో వున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పక్కనే ఉన్న సుమారు 200 బస్తాల ధాన్యం పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమీపంలో ఉన్న రైతులు మంటలను అదుపులోకి తీసుకు రావడంతో రెండు లక్షల వరకు నష్టం వాటి ల్లినట్లు తెలిపారు .ధాన్యం రాశలను గ్రామ రెవెన్యూ అధికారి కనికమ్మ సచివాలయం సిబ్బంది పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.



పాక్షికంగా దగ్ధమైన ధాన్యం రాశులు

విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-అమలాపురం

విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ రవి శంఖర్ అయ్యాన్నార్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఎస్‌పి కె.కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి సంయుక్తముగా కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో సంయుక్తముగా విత్తనముల దుకాణలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం పట్టణంలో శ్రీ చైతన్య విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకపోవడం, స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకములు నిర్వహించడం లేదని గుర్తించి ఆ షాపు పై 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. సుమారు రూ.24,260 విలువ గల 3.74 క్వింటాళ్ల జనుము, పిల్లిపెసర విత్తనములను సీజ్ చేశారు. సుమారు రూ 53,497 విలువ గల సుమారు 6.94 క్వింటాళ్ల వరి, మినుము విత్తనముల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, తహశీల్దార్ విజయ్ కుమార్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. గత నెల 25న ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 27 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఇటీవల మండపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ముగ్గురు విద్యార్థులకు బదులు మరో ముగ్గురు పరీక్ష రాసేందుకు ప్రయత్నిస్తుండగా వారిని అధికారులు గుర్తించి పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించగా వారిపై పోలీస్ లు కేసు నమోదు చేశారు.

నేటి నుంచి ఉద్యోగ సంఘాల రిలే దీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రభుత్వఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నమని జిల్లా విఆర్‌ఒల సంఘం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా దీక్షా శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారాయుడు, ఆదిలక్ష్మి , జిల్లా ఆఫీస్ బేరర్స్ , వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గుంటారన్నారు.

ఆరు పథకాలతో అందరికీ మేలు

ప్రజాశక్తి-రాజోలు

ఇటీవల జరిగిన మహానాడులోయ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు ప్రకటించిన ఆరు పథకాలు అందరికీ మేలు చేస్తాయని ఆ పార్టీ వాణిజ్య విభా గం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ అన్నారు. బుధవారం విలే కరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ మహా నా డులో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోలో అద్భుతమైన పథకాలున్నాయని అన్నారు. మహిళలు, యువత, రైతులు, బిసి వర్గాలు ఈ పథకాలకు పట్టం కడతారన్నాయరు.

పచ్చ బారిన పశువుల నీటి కుండి

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వెనుక ఆవరణలో 40 హెచ్‌పి మంచినీటి బోరు ఎదురుగా పశువుల దాహం తీర్చేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటి కుండీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో నాచు పేరుకుపోయి అధ్వాన్నంగా తయారయింది. పశువులు నీటిని తాగేటప్పుడు కుండీ నుండి బయటపడిన నీరు ప్రవహించే ఏర్పాటు చేయకపోవడంతో కుండి చుట్టూ బురద గుంటగా మారిపోయింది. దీంతో ఆ రహదారిలో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ నీటికుండీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించ డంతో పాటు ఈ కుండీ చుట్టూ బురదగుంట ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.



నాచు పేరుకుపోయిన పశువుల నీటి కుండీ

సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలి

- మంత్రి బొత్సకు కాంట్రాక్టు లెక్చరర్ల వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తమ సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ గొర్ల మాణిక్యం ఆధ్వర్యంలో ఆ సంఘ నాయకులు మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి వినతి పత్రం సమర్పించారు. బుధవారం జెఎన్‌టియుకెలో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు లెక్చరర్లు అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇప్పటికే మూతో పాటుగా పనిచేసిన కాంట్రాక్టు లెక్చరర్స్‌ని తెలంగాణలో రెగ్యులరైజ్ చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ అతి తొందరలోనే మీకు కూడా రెగ్యులరైజేషన్ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా, డాక్టర్. బిఆర్. అంబేద్కర్ జిల్లాల అధ్యక్షులు షేక్ రబ్బానీ గౌస్, పి.అలివేలు మంగతాయారు, పెద్దింశెట్టి సూర్య నారాయణ మూర్తి, విజయకుమార్, మూర్తి సుధాకరవర్మ, శివన్నారాయణ పాల్గొన్నారు.



మంత్రి బొత్సను కలిసిన కాంట్రాక్ట్ లెక్చరర్ నాయకులు

4న పర్యావరణ పరిరక్షణపై జిల్లా స్థాయి పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 4వ తేదీన కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి పర్యావరణ పోటీలను నిర్వహి స్తున్నట్లు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ సాంకేతిక మండలి, వి.బి.వి.ఆర్. చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. చిత్రలేఖనం, కవితల పోటీ, వ్యాస రచన, క్విజ్, ఏక పాత్రాభినయం అనే ఐదు అంశాలలో నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై ఈ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో 4వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనా వచ్చన్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ వార్డుల, పేరు, పేపర్లు ఇవ్వబడతాయన్నారు. అన్ని పోటీలు ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య జరుగుతాయన్నారు. పాల్గొను విద్యార్థి ఏదో ఒక్క పోటీలో మాత్రమే పాల్గొ నాలన్నారు. పెయింటింగ్‌కు సంబంధించిన కలర్స్ ఎవరికి వారే తెచ్చు కోవాలన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. ఇతర వివరాలకు కేసరి శ్రీనివాస రావు, 9912703697 నెంబర్‌లో సంప్రదిం చాలన్నారు. ఈ పోటీలలో పాల్గొనగోరు ప్రతి విద్యార్థి క్రింది గూగుల్ లింక్‌లో ఈనెల రెండో తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

2న జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సామర్లకోట దుర్గాప్రసాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనెల రెండో తేదీన కాకినాడ జిల్లా ఆక్వాటిక్ (స్విమ్మింగ్) ఎంపికలు జరుగుతాయని సంఘ కార్యదర్శి ఐ.రాజు బుధవారం తెలిపారు. ఈ పోటీలు జిల్లా ఆక్వాటిక్ సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో జరుగుతాయని, 2003 వ సంవత్సరంలో పుట్టిన వారు అర్హులని రాజు చెప్పారు. ఈ పోటీల నుంచి మొత్తం 14 మంది యువకులు, 14 మంది యువతులను రాష్ట్రస్థాయి పోటీ లకు, ఎంపిక చేయనున్నారు. ఈ ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్ కార్డ్, వయసు ధ్రువీకరణ పత్రంతో రావాలన్నారు. ఈ పోటీలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 10వ తేదీ విజయవాడలో జరిగే ఎనిమిదవ సీనియర్ ఆక్వాటిక్ అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వారు జూలై 2వ తేదీ నుంచి 5 వరకు హైదరాబాదులో జరిగే సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటా రన్నారు. మరిన్ని వివరాలకు సంఘ కార్యదర్శి 92466 90466 నెంబర్ సంప్రదించాలని సంఘ గౌరవ సలహాదారుడు మంగా వెంకట శివరామకృష్ణ తెలిపారు.

జెవికె కిట్లను సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

జెవికె కిట్లను విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సిఎంఒ చామంతి నాగేశ్వరరావు కోరారు. మండల కేంద్రమైన కాజులూరు జెడిపి ఉన్నత పాఠశాల, భవిత పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు సిఐకె రావు అందించిన ప్రోటీన్ ఫుడ్ ను అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నారని వీటిని విద్యార్థులకు సక్రమంగా అందించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ కె.వి.వి.సత్యనారాయణ, సిఆర్‌పిలు సుజాత, ప్రశాంతి, నాగజ్యోతి శ్రీనివాస్, సత్యనారాయణ, చంటిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లమిల్లి కుటుంబానికి యనమల పరామర్శ

ప్రజాశక్తి - రాయవరం

సొసైటీ మాజీ అధ్యక్షులు నల్లమిల్లి తాతాజీ కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి యనమల కృష్ణుడు బుధవారం తాతాజీ స్వగ్రామమైన బిబి పట్నం లోని తన నివాసానికి వెళ్లి తాతాజీ కుటుంబ సభ్యులు పరామర్శించారు కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి బి భాస్కర్ బాబు, సైలా సాంబశివరావు, పలువురు టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

1.10 కోట్ల వ్యయంతో తాగునీటి ట్యాంక్ నిర్మాణం

ప్రజాశక్తి,అన్నవరం(తొండంగి)

తొండంగి మండలం ఎవి నగరంలో అరబిందో సంస్థ సహకారంతో 1.10 కోట్ల వ్యయంతో 1.5 లక్షల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు బుధవారం గ్రామ సర్పంచ్ కొయ్య జగదీశ్వరి మురళీకృష్ణ, స్థలదాత యనమల సత్య నారాయణలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొయ్య జగదీశ్వరి మురళీకృష్ణ మాట్లాడుతూ పంచాయతీకి, గ్రామ ప్రజల నీటి అవసరములు తీర్చే నిమిత్తం సుమారు రూ.కోటి 10 లక్షలతో "అరబిందో ఫార్మా ఫౌండేషన్" సివిఎస్ఆర్ నిధులతో ఎవి నగరంలో మంచినీటి ట్యాంకు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ భాస్కర్ ప్లాంట్ హెడ్, ఇంజినీర్ గణపతి రాజు, ఫౌండేషన్ సిబ్బంది, టెక్ కన్సల్టెంట్ ఎస్ఆర్ నిర్మాణ్ సిబ్బంది, పంచాయతీ వార్డ్ మెంబర్లు, గ్రామ సచివాలయం ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ మురళీకృష్ణ

పథకం ప్రకారమే ధాన్యం వ్యాపారి హత్య

ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం

ప్రజాశక్తి -మండపేట

పథకం ప్రకారమే ధాన్యం వ్యాపారి గొలుగూరి కోదండ వెంకట రామారెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ధ్రువీకరించారు. బుధవారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను రామచంద్రపురం డిఎస్‌పి టియస్ఆర్‌కె.ప్రసాద్ వెల్లడించారు. పట్టణానికి చెందిన రామారెడ్డి ఈనెల 25వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ అతని భార్య శ్వేత మండపేట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు రోజుల తర్వాత రామారెడ్డి మోటార్ సైకిల్ బైపాస్ రోడ్డులో ఉండడంతో పోలీసులు వివిధ కోణాల్లో కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు. రామారెడ్డి పట్టణానికి చెందిన పాల వ్యాపారి రావూరి సూర్యారావుకు వ్యాపార నిమిత్తం రూ. 80వేలు అప్పుగా ఇచ్చాడు. అప్పు తిరిగి చెల్లించమని పదేపదే అడుగుతుండడంతో అది అవమానంగా భావించిన అతడు తమ్ముడు ఏసురాజుతో కలిసి రామారెడ్డిని హత్య చేసేందుకు కుట్ర పన్నారని డిఎస్‌పి తెలిపారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో అప్పు చెల్లిస్తామని రామారెడ్డికి ఫోన్ చేసి స్థానిక 2వ వార్డులో శ్రీ లక్ష్మి నగర్‌లోని పశువులపాక వద్దకు రమ్మని ఫోన్ చేశాడన్నారు. రామారెడ్డి అక్కడికి రాగానే ముందుగా తవ్వి ఉంచిన 8 అడుగుల లోతు గల గోతిలోకి తన సోదరునితో కలిసి నెట్టారన్నారు. రామారెడ్డిని బలమైన రాయితో తలపై మోది హత్య చేశారన్నారు. రామారెడ్డి భార్య ఫిర్యాదులో పేర్కొన్న కాల్ రికార్డ్ వివరాలలో సూర్యారావు డబ్బులు ఇస్తానని పిలిచినట్లు తెలుపడంతో ఆకోణంలో దర్యాప్తు జరిపిన పోలీసులు సూర్యారావును అదుపులోకి తీసుకోగా ఏసురాజు పరారీలో ఉన్నాడన్నారు. రామారెడ్డి మెడలోని బంగారం గొలుసు ఏసురాజు తీసుకుని రూ.లక్షకు తాకట్టు పెట్టి సెల్‌ఫోన్ తదితర వస్తువులు కొనుగోలు చేశాడన్నారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఫోరంసిక్ డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు సమక్షంలో శవపంచనామ చేశారు. సిఐ శివగణేష్, ఎస్ఐలు అశోక్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మృతదేహం పాతి పెట్టిన ప్రదేశం వద్ద విచారణ చేస్తున్న పోలీసులు

విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి అందజేత

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఇటీవల వెలువడిన టెన్త్ పరీక్ష ఫలితాల్లో 576 అధిక మార్కులు సాధించిన కపిలేశ్వరపురానికి చెందిన విద్యార్థిని బొక్కే వర్షిత కు పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక నగదు బహుమతి బుధవారం అందజేశారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల్లో1990-91 వ బ్యాచ్ పూర విద్యార్థులు బొక్కే సత్యనారాయణ, రమణి కుమారి దంపతుల కుమార్తె వర్షిత కు రూ. 20 వేలు నగదు వారి ఇంటి వద్ద అందజేశారు.. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాకా శ్రీనివాస్, తెరుకోటి త్రినాథ్, వెంకట మాస్టర్, పాలెపు మూర్తి పాల్గొన్నారు.



వర్షితకు రూ.20వేలు అందజేస్తున్న దృశ్యం

ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిపించేలా చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిపించేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎం.దుర్గారావు వైద్యాధికారులకు సూచించారు. ఆయన బుధవారం వెల్ల పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదపాయాలు, వివిధ పథకాలు సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆన్లైన్,ఆఫ్ లైన్ ప్రక్రియలను పలు రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.మమత, డాక్టర్ ఎస్‌వి. ఆదినారాయణ, సూపర్‌వైజర్లు వి.ఈశ్వరమ్మ, కె.శ్రీనివాస్, జి.కమల్‌శేషు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

ఊడి పడిన సీలింగ్

కార్పొరేషన్ ఉద్యోగులకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ పరిధి టౌన్ ప్లానింగ్ సెక్షన్ కార్యాలయంలో బుధవారం టౌన్ ప్లానింగ్ విభాగం సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది పనిచేసే హాలులో ఉన్న ఒక్కటి సీలింగ్ ఊడిపడింది. దీంతో అధికారులు లకు ఎటువంటి ప్రమాదం జరగకుండా తప్పించు కున్నారు. ఈ విషయమై అక్కడ పని చేస్తున్న సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు, డిఇ సుబ్బారావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవనం నిర్మాణ పనులలో భాగంగా ఆయా విభాగాలను మార్చుకున్న బాలభవన్ వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల్లో ఈ మధ్యకాలంలోనే నిర్మించిన సీలింగ్ ఊడిపడడంతో పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఊడిపడిన స్లాబ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

నేటి నుంచి 5 జిల్లాల జెడ్‌పిటిసిలకు శిక్షణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో పూర్వపు ఐదు జిల్లాలకు చెందిన జెడ్‌పిటిసిలకు ఈనెల 5వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించనున్నట్లు విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ.వేణుగోపాల్ బుధవారం తెలిపారు. మూడు రోజులు చొప్పున ఐదు బ్యాచ్‌ల జెడ్‌పిటిసిలకు పాలనాంశాలపై ప్రత్యేక శిక్షణలు ఇవ్వనున్నట్లు చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జెడ్‌పిటిసిలు పూర్వపు ఐదు జిల్లాల నుండి ఈ శిక్షణకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు.